# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.**

శ్రీనివాసరావుగారూ, పద్మావతమ్మ మధ్యాహ్నం భోజనాలయాక తీరుబడిగా ముందు వరండాలో కూర్చొని చదరంగం ఆడుతూ కాస్సేపు కాలక్షేపం చేస్తుంటారు.

తన గుర్రంతో బంటుని చంపేసి 'షో' అన్నారు శ్రీనివాసరావుగారు.

''ఓ.. అదా మీ ఎత్తు.. అటు నుంచి నరుక్కొస్తున్నారన్నమాట. ఉండండి చెప్తా...'' అంటూ తన ఏనుగుని తీసుకొచ్చి రాజుకి కాపలా పెట్టింది పద్మావతమ్మ.

## ఆదర్శ కుటుంబం

### చెరుకూరి వెంకటాచల



ఆట మధ్యలో పద్మావతమ్మ మొగుడితో ''ఏవండీ.. ఆ లీవ్ సేలరీ డబ్బు గురించి ఏంచేసేరు. అది కూడా త్వరగా వచ్చేటట్లు చూడండి. ఎన్నాళ్ళని ఈ అద్దెకొంపలో ఉంటాం మన ఊళ్ళో స్వంత ఇల్లుండగా.''

''అదే నేనూ చూస్తున్నానోయ్. ఆఫీసుకి ఫోనుచేస్తే.. కాగితాలు సంతకాల్లో ఉన్నాయట. రెండు రోజుల్లో పేమెంటు అయిపోతుందన్నారు.''

• • •

శ్రీనివాసరావుగారు రెండు నెలల క్రితమే రైల్వే-స్టేషన్ మాష్టరుగా రిటైరయ్యారు. రావలసిన డబ్బు అంత త్వరగా పేమెంటు కావడానికి రైల్వే క్వార్టరు ముందుగానే ఖాళీచేసి ఆవూళ్ళోనే అద్దె ఇంట్లో ఉంటున్నారు తనూ భార్య పద్మావతమ్మ.

ఆయన సంతానం: కూతురు- భవానీ, కొడుకు- ఆనంద్. ఇద్దరూ గ్రేడ్యుయేట్స్.

ఇద్దరికీ మంచి సంబంధాలు చూసి పెళ్ళిళ్ళు చేసేసేరు. ఇద్దరికీ చెరో కొడుకునూ. ఇద్దరివీ గవర్నమెంటు ఉద్యోగాలే.

కొడుకు ఒరిస్సాలోనూ, అల్లుడు విశాఖపట్నంలోనూ వాళ్ల కుటుంబాలతో ఉంటున్నారు ఆర్థికంగా ఏవిధమైన ఇబ్బందులూ లేకుండా.

• • •

తనకు రైల్వే నుండి రావలసిన డబ్బంతా వచ్చేసినట్లు నిర్ధారణ చేసుకొని రావలసిన పెన్షన్ తాలూకు కాగితాలు నింపి ఆఫీసులో ఇచ్చేసి తనతో పనిచేసిన కొలీగ్సుకి, 'బై..బై..' చెప్పేసి సామాన్లతో సహా ఊళ్ళో ఉన్న తన స్వంత ఇంటికి వచ్చేసేరు శ్రీనివాసరావుగారూ, సతీమణి పద్మావతమ్మ.

తను రిటైరై స్వంత ఇంటికి వచ్చేసినట్లు, దసరా పండుగ దగ్గరలోనే ఉన్నందున అందరూ వచ్చి నాల్రు రోజులు సరదాగా గడపవలసిందనీ కొడుక్కీ కూతురుకీ ఉత్తరాలు రాసేరు.

అందరూ పండక్కి వచ్చేలోపల ఇల్లంతా శుభ్రం చేయించి సున్నాలు వేయించి ఇంటికి కొత్త [illegible] తెచ్చేరు.

• • •

కొడుకూ కోడలు, అల్లుడూ కూతురూ వాళ్ల పిల్లలూ అందరితో ఇల్లంతా సందడిగా ఉంది దసరా పండక్కి.



## మొరక్కండి

''ఇంత పెద్దవాణ్ణి, నన్ను డాగ్ అంటావ్‌రా కుర్రకుంకా?'' ఓ వృద్ధుడు ఆగ్రహంగా పక్కనున్న కుర్రాడిపై చెయ్యి ఎత్తాడు.

''అనవసరంగా మొరక్కండి. నేను మిమ్మల్ని అలా పిలవలేదు.'' అన్నాడా కుర్రాడు.

## బిర్యాని

''ఈరోజు బిర్యాని లేదా ఎందుకని?'' హోటల్లోని సర్వర్‌ని అడిగాడు వెంకట్రావు.

''మరి.. నిన్నరాత్రి అన్నం మిగల్లేదు కదండీ. అందుకని'' చెప్పాడా సర్వరు.

## గురక

''ఎప్పుడూ ఆఫీసులో నిద్రపోయే అప్పారావుకి ఇంక్రిమెంట్ రావడమేమిటి. మనకి రాకపోవడమేమిటి?'' ఒక గుమస్తా మరో గుమస్తాతో ఉక్రోషంగా అన్నాడు.

''వాడి గురకకి, మిగతావాళ్ళకి నిద్రపట్టక, చచ్చినట్టు పని చేస్తున్నారుగా అందుకు.'' చెప్పాడు రెండో గుమస్తా.

## అవసరం

''మీరు ఇన్నిరోజులపాటు నిద్రాహారాలు మాని, పరిశోధించినదేమిటి?'' అడిగాడు వెంకట్రావు ఓ శాస్త్రవేత్తని.

''మనిషి బ్రతకడానికి నిద్ర, ఆహారం చాలా ముఖ్యమని పరిశోధించాను'' ఆనందంగా చెప్పాడు శాస్త్రవేత్త.

## చాలాకాలం

''చాలా సంతోషం వరాహమూర్తిగారూ. చివరగా మీరు మా ప్రేక్షకులకి ఇచ్చే సందేశం ఏమిటీ?'' టీవీలో పరిచయ కార్యక్రమంలో రచయితని అడిగాడు పరిచయకర్త.

''క్షమించాలి. నాకు చాలాకాలం జీవించాలని వుంది.'' చెప్పాడా రచయిత.

\- సింధు

శ్రీనివాసరావుగారూ, భార్య పద్మావతమ్మ ఎంతో సంతోషంతో ఉన్నారు.

రాత్రి భోజనాలయాక అందరూ ముందు వరండాలో చాపలు పరుచుకొని కూర్చొని భుక్తాయాసం తీర్చుకొంటున్నారు. పిల్లలు పడుక్కున్నారు.

శ్రీనివాసరావుగారు పడక కుర్చీలోనూ పద్మావతమ్మ కుర్చీపక్కన కొంచెం ఎడంగా కూర్చుంది.

అంతా నిశ్శబ్దంగా ఉండడంతో కొడుకు ఆనంద్ కలగజేసుకొని...

''నాన్నగారూ.. మీరు ముప్పై ఐదేళ్ళు కష్టపడి రాత్రనకా పగలనకా పనిచేసి 'ఏ..గ్రేడు..' స్టేషను మాష్టరుగానూ రెండు జి.యమ్. ఎవార్డులు కూడా సంపాదించుకొని రిటైరయ్యారు.

బాధ్యత, నిజాయితీగల స్టేషను మాష్టరుగా మంచి పేరు తెచ్చుకున్నారు. కష్టపడి సంపాదించి మమ్ములను పోషించి పై చదువులు చెప్పించి పెళ్ళిళ్ళు చేసి ఓదారికి తెచ్చిన బాధ్యత మీవైతే, మమ్ములను కనీ పెంచి పెద్దవాళ్ళను చేసిన బాధ్యత పూజ్యురాలైన మాతృమూర్తిది రెండవ బాధ్యత. 'నాణానికి రెండుపక్కలూ అమూల్యమైనవే.' నాన్నగారూ.. మీరిప్పుడు ఫ్రీ బర్డ్...

మరి అమ్మ.. ఆమె జీవితం ఇంకా వంటింటికి పరిమితమేనా. చాకిరీ చేసి చేసి ఒళ్ళు హూనం చేసుకొని తన కష్టాలు మనస్సులో దాచుకొని సుఖాలు మనందరితో పంచుకొంటూ అలసిపోయి నీరసపడిపోయింది. మరి అమ్మకి రిటైర్‌మెంటు వద్దా..? ఆమెకు విశ్రాంతి ఇవ్వవలసిన బాధ్యత మనకి లేదా నాన్నగారూ?! అందుచేత నేచెప్పేదేమంటే.. మీరిద్దరూ హాయిగా నిశ్చింతగా మాలో ఎవరిదగ్గరేనా ఉండి మీ శేష జీవితం గడపండి. మా పిల్లలతో ఉల్లాసంగా కాలం గడపండి. మీ ఇన్నేళ్ళ అనంత అనుభవసారాన్ని మాకు చెప్పండి. మాకెంతో అవసరం. నా మాట కాదనకండి నాన్నగారూ'' అంటూ మిగతా వాళ్ళకేసి చూస్తూ.. ''మీరేమంటారు బావగారూ, అక్కా, శ్రీమతిగారూ..'' అంటూ అడిగేడు ఆనంద్.

''మీరు చెప్పినట్లు పెద్దవాళ్ళిద్దరూ మన దగ్గర ఉంటేనే బాగుంటుంది.'' అంటూ అందరూ అన్నారు.

కోడలు కమల ప్రత్యేకంగా కలగచేసుకొని అత్తగారి దగ్గరకొచ్చి.. ''మీ ఇద్దరూ మాదగ్గర కొచ్చేయండి మామయ్యగారూ. ఇక్కడ మీకింకెవరున్నారనీ.. మీకే ఇబ్బంది రాకుండా నేను చూసుకుంటాగా.'' అంటూ ప్రాధేయపడింది. కూతురు భవాని తల్లి దగ్గరకొచ్చి అదేమాట మళ్ళీ చెప్పింది.

అందరి మాటలు వింటూన్న శ్రీనివాసరావుగారూ పద్మావతమ్మ ఇద్దరూ ఆనందం పట్టలేక ఆనంద భాష్పాలు కార్చేరు.

''నేనూ మీ అమ్మా ఆలోచించుకొని చెప్తాంరా రేపు'' అన్నారు శ్రీనివాసరావుగారు.

చాలా రాత్రి కావడాన కబుర్లాపేసి పడుక్కున్నారంతా. డాబా మీద పడుక్కున్న పెద్దవాళ్ళిద్దరూ మెలకువగానే ఉన్నారు.. మాట్లాడుకుంటూ.

''పద్మావతీ.. నీ ఉద్దేశమేమిటీ? మనిద్దరం ఇక్కడ ఉండడమా? లేక అబ్బాయి అన్నట్లు వాళ్ళతో వెళ్ళడమా?''

''ఏవండీ.. మనవాళ్ళు ఇంతమంది వాళ్ళతో వచ్చేయమని ప్రాధేయపడుతూంటే.. మనకేం భయమండీ. హాయిగా వాళ్ళతోటే ఉందాం. మనకి ఇకమీదట వంటరిగా రోజులు గడపాల్సిన అవసరం ఏముంది చెప్పండి. మనం ఎక్కడున్నా ఎవరికీ భారం కాము. మన ఖర్చు వాళ్ళకిచ్చేస్తాము. మన మందులు మనం కొనుక్కుంటాం.'' అంటూ నచ్చచెప్ప చూసింది పద్మావతమ్మ మొగుడికి.''

''చూడు.. పద్మావతీ.. నా ఉద్దేశంలో మనం ఎవరిదగ్గరా ఉండక్కర్లేదు. ఈ ఊళ్ళోనే ఈ ఇంట్లోనే ఉందాం.. మన పాతరోజులు జ్ఞాపకం చేసుకుంటూ.

''కుటుంబ బాధ్యతలతో నువ్వూ, ఆఫీసు బాధ్యతలతో నేనూ అలసిపోయేం. మనకి ఏకాగ్రత ప్రశాంతత అవసరం ఇప్పుడు.''

''నేను చెప్పింది ఇంకోమారు ఆలోచించండి. కొన్నాళ్ళతరవాతైనా వాళ్ళ అవసరం మనకి రాకపోదు. ఇప్పుడు పిలిచినప్పుడు వెళ్ళనివాళ్ళం అప్పుడు ఏమొహం పెట్టుకొని వాళ్ళ దగ్గరకి వెళతాం. మనమీద వాళ్ళకి చులకన భావం ఏర్పడుతుంది. మనం బాధపడవలసి వస్తుంది.'' అంటూ భార్య మళ్ళీ నచ్చచెప్పచూసింది.

''అప్పుడు మనం వాళ్ళదగ్గరకెళ్ళడానికి అంత నామోషీ అయితే వెళ్ళనే వెళ్ళం. వృద్ధుల ఆశ్రమాలు చాలా ఉన్నాయి. మన దగ్గరున్న డబ్బు నాకు వచ్చే పెన్షనూ ఆశ్రమానికి రాసేస్తే మనకు అన్ని సదుపాయాలతో యాజమాన్యం చూసుకుంటుంది. మన జీవితాలు హాయిగా వెళ్ళిపోతాయి.''

''నేను చెప్పింది నీకు నచ్చనప్పుడు నువ్వు చెప్పినట్లే వాళ్ళతో వెళ్ళిపోదాం. కొంతకాలం తర్వాత వచ్చే అపోహలకీ, అవమానాలకీ నువ్వు బాధపడి నా ఎదురుగా కన్నీళ్ళు పెట్టుకుంటే మాత్రం నేను బాధ్యుడిని కాదు సుమా. గుర్తుంచుకో.''

తెల్లారిపోవడంతో ఇద్దరూ డాబా దిగేరు.

● ● ●

మధ్యాహ్నం భోజనాలయాక రోజులాగే అందరూ ముందు వరండాలో కూర్చొని కబుర్లు చెప్పుకుంటున్నారు.

''నిన్నరాత్రి నేనడిగినదానికి నాన్నగారేం చెప్పలేదు.'' అంటూ బావగారికేసి చూసేడు ఆనంద్.''

''అవును మామయ్యగారేం చెప్పలేదు'' అంటూ అల్లుడు సూర్యం వంతపాడేడు.



ఆలోచిస్తున్న శ్రీనివాసరావుగారు తేరుకొని ''మీరంతా మాకిచ్చిన ఆదరణ, నిబ్బరం మాకెంతో ఆనందాన్నిచ్చింది. ఏనుగు బలం వచ్చినట్టుంది. గాలిలో తేలిపోతున్నట్టనిపిస్తుంది.

మీరూ పిల్లలూ అంతా మాకు రత్నాల లాంటివారు. మీరిద్దరూ ప్రయోజకులై గవర్నమెంటు ఉద్యోగాలు చేసుకుంటూ భార్యాపిల్లలతో ఏవిధమైన ఆర్థిక ఇబ్బందులూ లేకుండా కాపురాలు చేసుకుంటున్నారు. ఇంక మిగిలినవాళ్ళం మేమిద్దరం ఇదే ఒంటరి జీవితానికి అలవాటు పడిపోయేం.

ఏడాదికోమారు పండుగలకి నే పిలవడం మీరంతా వచ్చి పండగ నాల్గురోజులూ మాతో సరదాగా గడపడం ఇదే మాకు బాగుంది.'' అంటూ శ్రీనివాసరావుగారు ఇంకా ఏదో చెప్పబోతూంటే...

కొడుకు ఆనంద్ మధ్యలో కల్పించుకొని, ''నాన్నగారూ.. మీరు ఇన్నాళ్ళూ ఉద్యోగంలో ఉన్నారు కదాని మేము మిమ్మల్ని ఎక్కువ బలవంతం చేయలేదు మాదగ్గరకు వచ్చేయమనీ. ఇప్పుడు రిటైరైనాక కూడా మాతో రావడానికి ఎందుకు సందేహిస్తున్నారు? ఇక్కడుండి ఇబ్బంది పడటమేమిటీ మీరిద్దరూ.''

''చూడునాయనా, దూరంగా ఉంటేనే మన ప్రేమలూ, ఆప్యాయతలూ చాలాకాలం ఉంటాయి. అదీకాక మాకిప్పుడేమంత పెద్ద వయస్సులు వచ్చేయనీ. బి.పి., షుగరు, ఇంకా ఏవిధమైన రుగ్మతలూ లేకుండా ఆరోగ్యంగానే ఉన్నాంకదా...''

మధ్యలో అల్లుడు సూర్యం కలగజేసుకొని ''మామయ్యగారూ.. ఏ అర్ధరాత్రయినా ఎవరి అవసరమైనా వస్తే.. ఎవరున్నారు చెప్పండి? బయటివాళ్ళెవరొచ్చి చేస్తారు. మీరు మాత్రం ఎవరినడుగుతారు. మీరు ఇద్దరూ ఇక్కడ ఒంటరిగా ఉంటే మాకు మనశ్శాంతి ఉంటుందా?''

''అది సహజం అల్లుడూ. మీరెలా ఉన్నారో అని మాకూ తరచూ జ్ఞాపకం వస్తుంటారు. అదే రక్తసంబంధంలో ఉన్న ఆకర్షణ ప్రాముఖ్యత.

ఎప్పుడేనా ఏమైనా అవసరం వస్తే పక్కింటివాళ్ళూ ఎదురింటివాళ్ళూ లేరూ... ఆమాత్రం సాయం చెయ్యకపోతే ఇరుగూ పొరుగూ అని అనిపించుకోవడమెందుకూ, తెల్లారిలేస్తే ఆప్యాయంగా పలకరింపులెందుకూ.

ఊళ్ళో ఉన్న నర్సింగ్‌హోములో జాయిన్ చేసి టెలిగ్రామ్ ద్వారా మీకు విషయం తెలియజేయడం కూడా పెద్దపనేనా పక్కవాళ్ళకి. ఆమాత్రం మానవత్వం ఇంకా మనలో ఉంది బాబూ.

టెలిగ్రాం అందిన తర్వాత మీరెలాగూ వస్తారు.

ఇకపోతే మనిషి తన స్థానబలిమి పోగొట్టుకోకూడదు. అదిపోతే అతని గౌరవం పోతుంది.

గౌరవించి ప్రేమించిన సంతానానికే తనంటే ఓ చులకన భావం ఏర్పడుతుంది. తనకంటూ ఓ ఇల్లూ ఇల్లాలు తనని పోషించుకోగల ఆర్థిక శక్తి ఆరోగ్యం అన్నీ ఉన్నా ఇంకొకళ్ళ దగ్గర కాలం గడపడం తనవాళ్ళకీ పైవాళ్ళకీ విమర్శించడానికి ఆస్కారముంటుంది.

కొంతకాలం తర్వాత బాధతో మళ్ళీ తన ఇంటికే రావలసి వస్తుంది.

అదీకాక మాభారం మీ అందరిమీదా ఇప్పటి నుంచీ మోపి మిమ్మల్ని ఇబ్బంది పెట్టడం మాకు ఇష్టంలేదురా.. ఆనంద్.

అందుచేత.. పిల్లలూ.. మేమిద్దరం కలిసి ఆఖరిమాటగా చెప్పేదేమంటే మేము అలసిపోయి ఉన్నాము. మమ్మల్ని కొన్నాళ్ళు ఒంటరిగా కాలక్షేపం చేయనీండి. విశ్రాంతి తీసుకోనివ్వండి కొంతకాలంపాటు. ఎప్పుడు రావాలనుకుంటే అప్పుడే వచ్చేస్తాం మీదగ్గరకు. మీరు కాక మాకింకెవరున్నారు చెప్పండి?!'' అంటూ మౌనంగా ఉండిపోయేరు శ్రీనివాసరావుగారు.

''నువ్వేమంటావమ్మా?'' పద్మావతమ్మని అడిగేడు కొడుకు ఆనంద్.

''చూడు నాయనా.. మీ నాన్నగారి మాటలూ ఆయన నిర్ణయం మీకందరికీ కష్టం కలిగించొచ్చు. అంత్యనిష్ఠూరంకంటే ఆది నిష్ఠూరం మేలు. ఆయన చెప్పినట్లు ప్రస్తుతానికి మా ఆరోగ్యాలు బాగానే ఉన్నాయి. అంతగా అవసరమైతే మీదగ్గరకు ఎలాగా రావాలికదా. మీనాన్నగారు చెప్పింది అన్నివిధాలా బాగుందిరా.''

''సరే.. నాన్నగారూ ఇక మేము చెప్పేదేముంది? మీ ఇష్టప్రకారమే కానియ్యండి. మీకెప్పుడు ఎవరిదగ్గరకు రావాలనుకున్నా ఏవిధమైన ఆలోచనలూ పెట్టుకోకుండా మాకు టెలిగ్రాం ద్వారా తెలియపరచండి. మాలో ఎవరైనా వచ్చి మిమ్మల్ని తీసుకువెళతాం.''

అంతా ప్రయాణమై వెళ్ళేముందు అందరూ పెద్దవాళ్ళిద్దరి కాళ్ళకూ కన్నీళ్ళతో నమస్కరించేరు.

శ్రీనివాసరావుగారూ, పద్మావతమ్మగారూ సజల నయనాలతో ఆశీర్వదించేరు అందరినీ.

ఆ రాత్రి పడుకోబోయే ముందు శ్రీనివాసరావుగారు, ''పద్మావతీ.. నా నిర్ణయం మన పిల్లలకు నచ్చలేదంటావా? అవునూ నాకొచ్చిన రిటైర్మెంటు డబ్బు మాటే ఎత్తలేదు వాళ్ళు. వాళ్ళ ఉద్దేశ్యాలు ఎలాగున్నాయోనని నేనూ ఊరుకున్నాను.''

''వాళ్ళకే ఉద్దేశాలూ ఉండవండీ. నాకు తెలుసు. మీరు రిటైరై మూడు నెలలే కదా అయింది. డబ్బు గురించి అడిగి మిమ్మల్ని చీకాకెందుకు పెట్టడమూ అని అనుకొని ఉంటారు.

అయినా ప్రస్తుతం వాళ్ళకి డబ్బు అవసరం ఏముంది గనక. కావలసిన సౌకర్యాలు అన్నీ ఉన్నాయి వాళ్ళకి. మన పిల్లలకి తెలుసునండీ.. మీరేం చేసినా వాళ్ళమంచికే చేస్తారనీ.''

''అవును.. మనది ఆదర్శకుటుంబం'' అన్నారు తృప్తిగా శ్రీనివాసరావుగారు.

★

## అడవుల్లో వాననీరు



వ్యవసాయ కార్యకలాపాలు జరిగే సాగుబడి భూములకంటే అడవులు నాలుగురెట్లు ఎక్కువగా వాననీటిని నిలువ చేసుకుంటాయి. వరదలు రాకుండా అడవులు గంటకు అరవై నుంచి ఎనభై మిల్లీమీటర్ల వర్షపు నీటిని పీల్చుకుంటాయి. వ్యవసాయ క్షేత్రాలు ఇరవై రెండు మిల్లీమీటర్లు మాత్రమే గ్రహించగలవు. ఒక చదరపు కిలోమీటరు అడవి కొట్టేయడంవల్ల ముప్పైవేల టన్నుల బొగ్గుపులుసు వాయువు వాతావరణంలోకి చేరుతుంది. తద్వారా వాతావరణం కాలుష్యం పెరుగుతుంది.

## ప్రపంచంలోనే అతిపెద్ద దేవాలయం

1861లో ఒక ఫ్రెంచి ప్రకృతి పరిశోధకుడు 'హెన్రీ మొహాట్', ఖైర్ సామ్రాజ్యానికి రాజధాని అయిన 'అంగ్‌కోర్'ను అకస్మాత్తుగా కనుక్కొన్నాడు. ఇది నేటి 'కంపూచియా'లో వుంది. ఆసియాలో ప్రసిద్ధి పొందిన బ్రహ్మాండమైన ఈ నగరం చుట్టూ తొమ్మిది, పధ్నాలుగు శతాబ్దాల మధ్య దట్టమైన అడవులు బయలుదేరాయి. 'అంగ్‌కోర్'లో ముఖ్యమైన అంగ్‌కోర్‌వాట్ దేవాలయం ప్రపంచంలోనే మిక్కిలి బ్రహ్మాండమైంది. దీంట్లో హిందూ దేవతా విగ్రహాలు, సర్పాలు, రాజుల చిత్రాలు, ఖ్మైర్ నాట్యకత్తెల శిల్పాలు వున్నాయి. దీనికి ఐదు గోపురాలు వున్నాయి. వీటిలో ఒకటి రెండు వందల యాభై అడుగులు ఎత్తు వుంటుంది.

## పెద్ద క్రిస్మస్ చెట్టు

యునైటెడ్ స్టేట్స్ 'వాషింగ్టన్ స్టేట్'లో 'సియాటిల్' అనే చోట 1950 డిసెంబరులో ఒక వ్యాపార కూడలి మధ్య ఏర్పాటు చేసిన 'డగ్లస్ ఫిర్' అనే క్రిస్మస్ ట్రీ 67.36 మీటర్ల ఎత్తువుండి, ప్రపంచంలోనే అతిపెద్ద క్రిస్మస్ చెట్టుగా పేరు పొందింది.

- శారద

